ప్రజాశక్తి

ఆదివారం 7 ఏప్రిల్ 2024 8 పేజీలు


ఎన్‌టిఆర్ కృష్ణా





నేడు కృష్ణాలో టిడిపి ప్రజాగళం

పామర్రు, పెనమలూరు నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటన



ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ప్రజాగళంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ఆదివారం కృష్ణాజిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. పామర్రు, పెనమలూరు నియోజకవవర్గంలోని ఉయ్యూరుల్లో జరిగే ప్రజాగళం సభల్లో పాల్గొని ప్రసంగించనున్నారు. ఆయన గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో ప్రజాగళం ముగించుకుని హెలీకాప్టర్‌లో మధ్యాహ్నం మూడు గంటలకు పామర్రు చేరుకుంటారు. మార్కెట్ యార్డు సమీపంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద నుంచి ర్యాలీగా పామర్రులోని నాలుగు రోడ్ల కూడలికి చేరుకుని సభలో మాట్లాడతారు. అనంతరం రోడ్ షో ద్వారా ఉయ్యూరు వెళతారు. నాలుగు రోడ్ల సెంటర్‌లో ప్రజా గళం కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ రెండు ప్రాంతాల్లో చంద్ర బాబు నిర్వహించే సభలకు భారీ గా జనస మీకరణ చేసేందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు శ్రమిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఇన్‌ఛార్జి కొనకళ్ల నారాయణ, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టిడిపి ఎంఎల్‌సి మంతెన సత్యన్నారాయణరాజు, టిడిపి పామర్రు, పెనమలూరు నియోజకవర్గ అభ్యర్థులు వర్ల కుమార్ రాజా, బోడే ప్రసాద్ తదితరులు పాల్గొననున్నారు.

వార్తా కథనాలపై సిఇసికి ఐపిఎస్‌ల ఫిర్యాదు

ప్రజాశక్తి - విజయవాడ : ఇటీవల కాలంలో కొన్ని దినపత్రికలు, వార్తా ఛానెళ్లలో ఐపిఎస్ అధికారులపై వచ్చిన అవాస్తవ, నిరాధారమైన వార్తా కథనాలను ఖండిస్తూ శనివారం కేంద్ర ఎన్నికల సంఘానికి పలువురు ఐపిఎస్ అధికారులు వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 19 మంది ఐపిఎస్ అధికారులు సంతకాలు చేసిన వినతిపత్రాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాను ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతిరాణా (మిగతా 6లో)



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మీనాకు వినతిపత్రం అందిస్తున్న కాంతిరాణా టాటా, రవీంద్రనాథ్‌బాబు

బందరులో పోర్టు రాజకీయం!


మా కృషి ఫలితమేనంటున్న వైసిపి, జనసేన నేతలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

కృష్ణాజిల్లా వాసుల చిరకాల కల బందరు పోర్టు నిర్మాణం. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ అది అజెండాగా మారింది. ఓట్ల సాధనకు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు పోర్టు నిర్మాణ పనులు, బందరు మెడికల్ కాలేజీ నిర్మాణాలు తమ ఘనతేనని ప్రచారం చేసుకుంటున్నారు. నిర్మాణ పనులకు పునాదులు వేయడంలో తాము ముందున్నామని చెబుతూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నిం చేస్తున్నారు.

గత ఏడాది మేలో బందరు పోర్టు నిర్మాణ పనులను ముఖ్యమంత్రి వె.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి, ఎంఎల్‌ఎ పేర్ని వెంకట్రామయ్య (నాని) ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా ఉన్నారు. ఆ తరువాత ఎంపి బాలశౌరికి ఈసారి ఎన్నికల్లో టికెట్‌ను వైసిపి అధిష్టానం నిరాకరించడంతో ఆయన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా బందరు పార్లమెంట్ నుంచి పోటీ చేస్తున్నారు. బందరు పోర్టుకు నిర్మాణానికి రూ.4 వేల కోట్లు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తీసుకురావడానికి కృషి చేశానని, ఈ నిధులు ప్రభుత్వ ఖజానాలో పడకుండా కాంట్రాక్టు సంస్థ పూర్తి చేసిన పనులకు చెల్లించేవిధంగా ప్రత్యేక ఖాతాలో వేయడంతోనే పోర్టు పనులు వేగంగా సాగుతున్నాయని బాలశౌరి ప్రచారం చేస్తున్నారు. తనను గెలిపిస్తే పోర్టుతోపాటు అనుబంధ పరిశ్రమలను తీసుకువస్తానని ఓటర్లను అకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మెడికల్ కళాశాలకు కేంద్ర ప్రభుత్వ నిధులు సాధించడానికి కృషి చేశామని చెప్పుకుంటున్నారు. అయితే వైసిపి ప్రభుత్వం కృషి ఫలితంగానే బందరు పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని, బందరులో మెడికల్ కళాశాల ఏర్పాటైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) చెబుతున్నారు.

మరో రెండేళ్ళకు....



పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేయడంలో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్షం చేశాయి. 2008లో రెండున్నర దశాబ్దాల క్రితం పోర్టు పనులకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేశారు. తర్వాత 2019 ఫిబ్రవరిలో సార్వత్రిక ఎన్నికలకు కొద్ది నెలల ముందు పోర్టు నిర్మాణ పనులను మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రయివేటు భాగస్వామ్య కంపెనీ నవయుగాతో ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. రెండు సంవత్సరాల్లో పోర్టు నిర్మిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని పట్టించుకోలేదు. ఎన్నికలకు ఏడాది ముందు 2023 మే 21 వతేదీన వైసిపి ప్రభుత్వం పనులను ప్రారంభించింది. మరో రెండేళ్లకు గానీ మొదటి దశలో నాలుగు బెర్త్‌ల నిర్మాణం పూర్తయ్యే పరిస్థితి లేదు.

11.50 ఎకరాల్లో సుబాబుల్ దగ్ధం



దగ్ధమైన సుబాబుల్ పంట

ప్రజాశక్తి - వీరులపాడు : ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు మండలం నరసరావుపాలెం గ్రామంలో 11.50 ఎకరాల్లోని సుబాబుల్ పంట దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారుగా రూ.50 లక్షల ఆస్తి నష్టం జరిగిందని రైతులు తెలిపారు. ఈ మేరకు వీరులపాడు పోలీస్‌స్టేషన్లో రైతులు ఫిర్యాదు చేశారు. శ్రీనివాసరావు, రామచంద్రయ్య, పగడాల చెంతయ్య, వీర రాఘవులు, ఓలా వెంకటేశ్వరరావు, బాలిశెట్టి శ్రీనివాసరావు, బొమ్మిశెట్టి శ్రీలక్ష్మిలకు చెందిన పొలాల్లోని సుబాబుల్ పంట ప్రమాదవశాత్తూ దగ్ధమైంది. కంచికచర్ల అగ్నిమాపక సిబ్బందికి సమాచార అందడంతో వారు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. మరింత నష్టం వాటిల్లకుండా మంటలను అదుపుచేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. వీరులపాడు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.


ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం, మైలవరం : ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్, మైలవరం ఆర్‌వో పి.సంపత్ కుమార్ వివిధ సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండ, మూలపాడు, త్రిలోచనపురం, తుమ్మలపాలెం, గుంటుపల్లి గ్రామాల్లోని 16 పోలింగ్ (మిగతా 6లో)



తనిఖీలు నిర్వహిస్తున్న జెసి సంపత్‌కుమార్



రంజాన్ దీక్షల వేళలు


ఇఫ్తార్ : ఆదివారం సాయంత్రం 6.35

సహర్ : సోమవారం ఉదయం 4.42

అమ్రిత సాయిలో మెగా రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న విద్యార్థులు...

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన ఆంధ్ర హాస్పిటల్స్ సౌజన్యంతో శనివారం 'మెగా రక్త దాన శిబిరం' నిర్వహించారు. ఆంధ్ర హాస్పిటల్స్ డాక్టర్ అచ్యుతబాబు కామినేని, వారి బృందం సహకారంతో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరాన్ని సెక్రటరీ కరెస్పాండెంట్ కె.రామ్మోహనరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన సమయంలో రక్తం దొరకక పోవటం వల్ల చాలా మరణాలు సంభవిస్తున్నాయని, వీటిని ఆపాలంటే ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్.శశిధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని, దీని వల్ల మీరు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, రక్తం అవసరమైన వారికి జీవితాన్ని ఇచ్చిన వారవుతారని తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 102 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. శిబిరంలో అమ్రిత సాయి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ పి.శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.



నాదెండ్లకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - భవానీపురం : జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను జనసేన పార్టీ ప్రచార కమిటీ విజయవాడ అర్బన్ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్, 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష కలిశారు. తెనాలి పార్టీ కార్యాలయంలో శనివారం కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం కస్తూరిబాయి గాంధీ విద్యాలయ ప్రాంగణంలో కళాశాల భవనాల ఎదురుగా విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ తీగలను కళాశాల భవనాల వెనుక నుండి కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి ప్రాంగణం నుండి తొలగించాలని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను తొలగించకుంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందా అని భయాందోళనలకు గురికావాల్సి వస్తోందని ప్రజలు భయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

1న రిటైర్డ్ ఉద్యోగుల పింఛను ఇవ్వాలి



మాట్లాడుతున్న వి.నాగరాజు

ప్రజాశక్తి - తిరువూరు : రిటైర్డ్ ఉద్యోగుల పింఛను ప్రతినెల 1న అందజేయాలని అఖిల భారత రాష్ట్ర పెన్షనర్ల సంఘం కార్యదర్శి వి.నాగరాజు కోరారు. ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం తిరువూరు బాపూజీ పెన్షనర్స్ హోంలో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి రాష్ట్ర ఏపి ఎన్‌జిఒ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జి.పూర్ణచంద్రరావు, పి..గురవయ్య, ఏపీ సచివాలయ సంఘం మాజీ అధ్యక్షులు, చౌదరి పాల్గొన్నారు. తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి, జనసేన, భారతీయ జనతా పార్టీ ఉమ్మడి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు హాజరై పెన్షనర్లు ఎదుర్కుంటున్న అనేక సమస్యలను రాబోయే ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పెన్షనర్ల మద్దతు కోరారు.

స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోవాలి: మధు


స్వర్ణకారుల సమస్యలు తెలుసుకుంటున్న మధు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రభుత్వం అన్ని రంగాలను ఆదుకుంటుంది కానీ స్వర్ణకారులకు ఏమాత్రం మేలు చేయలేదని జై భీమ్ రావ్ భారత్ పార్టీ జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కరిసే మధు విమర్శించారు. పట్టణంలోని ముఖ్యాల రోడ్డులో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణకారుల చేతి వృత్తిదారులను కలిశారు. ఈ సందర్భంగా వారు తమ బాధను వెల్లడించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రోజు రోజుకి చేతివృత్తుల వారు తగ్గిపోతున్నారని ఎక్కువగా రెడీమేడ్ వస్తువులపై మోజు చూపుతున్నారని, మరోవైపు ప్రభుత్వ సహకారం లేక వృత్తి మానేసి సుతార్లు గానూ, ఇతర పనులకు వెళ్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు స్వర్ణకారుల గురించి ఆలోచించి వారి జీవనాభివృద్ధికి ఒక కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేయాలని, ప్రత్యేకించి స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



గుండెపోటుతో వ్యాపారి మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం: గ్రామానికి చెందిన బచ్చాల నాగయ్య కుమారుడు ముత్యాల శ్రీనివాసరావు(55), (కమిషన్ వ్యాపారి వాసు) శనివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య, కాగా, కొద్దిసేపటి క్రితం తన ఇంటి వద్ద గుండెల్లో నొప్పి వస్తుందంటూ చెప్పగా, పొరుగువారు వెంటనే స్థానికంగా ఉన్న ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్సకు ఉపక్రమిస్తుండగా, అప్పటికే వాసు మృతి చెందాడు.

జీతాలు చెల్లించాలని అడ్మిన్ కార్యాలయం ముట్టడి


కార్యాలయాన్ని ముట్టడించిన ఉద్యోగులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జగ్గయ్యపేట లైమ్‌స్టోన్ మైన్స్‌లో యూనియన్ నాయకులు, ఉద్యోగులు కలిసి శనివారం సకాలంలో జీతాలు చెల్లించలేదని అడ్మిన్ బిల్డింగ్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ 23,467 వేల కోట్ల రూపాయల టర్నోవర్ ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కి, సమయానికి జీతాలు చెల్లించలేని దుస్థితి రావడం విచారకరమన్నారు. దీనికి కారణం చేతకాని మేనేజ్‌మెంట్ వల్లే ఈ దుస్థితి దాపురించిందని వాపోయారు. డిజిఎం (మైన్స్) ఇన్చార్జి నాగరాజు మాట్లాడుతూ ఈ సమస్య గురించి పై అధికారులతో మాట్లాడుతున్నామని త్వరలోనే పరిష్కారమవుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి, ఐఎన్‌టియు, సిఐటియు, బిఎం ఎస్, బిఐటియు యూనియన్ నాయకులు వలి బాబు, దేవోజీ, విజయ్ కుమార్, రామచందర్ నాయక్, ఉద్యోగులు టి.కోటేశ్వరరావు, ఎస్.కె.బిఎస్.వర్మ, కంపా వెంకటేశ్వర్లు, భాస్కర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

'జగన్ హయాంలోనే పేదలకు మంచి'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తేనే పేదలకు మంచి జరుగుతుందని విమలభాను పౌండేషన్ చైర్మన్ సామినేని విమలాభాను అన్నారు. పట్టణంలోని ఎర్ర కాలవ కట్టలో జగనన్న ప్రభుత్వంలో చేసిన మంచిని వివరిస్తూ నియోజకవర్గంలో ఉదయభాను చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ మరొకసారి గెలిపించాలని ఎన్నికల ప్రచారాన్ని విమలభాను నిర్వహించారు.

పేదలకు చీరలు పంపిణీ


చీరలు పంపిణీ చేస్తున్న ఎస్‌కె బాబు దంపతులు

ప్రజాశక్తి - మైలవరం : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామానికి చెందిన ఎస్‌కె.బాబు, మల్లిక బేగం దంపతులు 150 మంది పేదలకు శనివారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌కె బాబు దంపతులు మాట్లాడుతూ ప్రతి ఏడాది రంజాన్ సందర్భంగా కొత్తూరు తాడేపల్లి, కందులపాడు, వెలగలేరు, హెచ్.ముత్యాలంపాడు గ్రామాల్లోని పేదలకు చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రాస్తులు పాల్గొన్నారు.

బిజెపి మత రాజకీయాలు


మాట్లాడుతున్న శంకర్

ప్రజాశక్తి - తిరువూరు : కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి రావడానికి మత రాజకీయాలు చేస్తోందని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ విమర్శించారు. శనివారం సుంకర వీరభద్రరావు భవనంలో జరిగిన ఆపార్టీ తిరువూరు నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించి మాట తప్పిన బీజేపీ రాష్ట్రంలో ఏ ముఖం పెట్టుకుని ఎన్నికల్లో నిలబడిందని ప్రశ్నించారు. బీజేపీతో వైసీపీ, టీడీపీ అంటకాగడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకునే నాధుడు కరువయ్యాడని, ఇండియా కూటమి గెలిస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందన్నారు. ఇండియా కూటమిలో సీపీఐ 8 అసెంబ్లీ, ఒక పార్లమెంటు స్థానంలో పోటీ చేస్తుందని తెలిపారు. పార్టీ నాయకులు తూము కృష్ణయ్య, నాగుల్‌మీరా, ఉదయ్, సుబాని, మీరా, చిలుకూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి ఆలయానికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో పాల్గుణ మాసం చివరి శనివారం సందర్భంగా యాత్రికులు 15 వేల మంది పైబడి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్శనం టికెట్ల ద్వారా రూ.2,94,350/- ప్రసాదాల (లడ్డు, పులిహోర) విక్రయం ద్వారా రూ.3,35,100 అన్నదానం విరాళాల ద్వారా రూ.55,985ల ఆదాయం వచ్చినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. మండలంలోని తిరుమలగిరి గ్రామస్తులైన దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ, దేవస్థానం వారిచే ఉచిత ప్రసాద పంపిణీ ఏర్పాటు చేశారు. దేవస్థానంలో యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి నూతక్కి వెంకట సాంబశివరావు, ధర్మకర్తల మండల చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, ధర్మకర్తలు తెలిపారు.

ఆర్యవైశ్య నేతలతో సమావేశం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: మైలవరం టిడిపి ఉమ్మడి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆర్యవైశ్య సంఘం నేతలతో శనివారం కొండపల్లిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఉమ్మడి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్‌ని ఆర్యవైశ్య సంఘం నేతలు ఘనంగా సత్కరించారు. ఆయనకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ మహాకూటమి విజయం సాధిస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశీలకుడికి సత్కారం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మైలవరం నియోజకవర్గ అభ్యర్థి శ్రీ సర్నాల తిరుపతిరావు విజయమే లక్ష్యంగా ఎన్నికల నేపథ్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరు కూడా జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు జరిగిన మేలును గుర్తుంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా వైసిపి మైలవరం నియోజకవర్గ పరిశీలకులు కర్రా హర్షవర్ధన్ రెడ్డిని గుంజ శ్రీనివాసు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని యువనాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు అన్నారు. మండలంలోని బండిపాలెం గ్రామంలో జామియా మసీదులో గ్రామ నాయకులు బండి రంజిత్, కాసర గడ్డ కిరణ్, సయ్యద్ మౌలాలిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో శుక్రవారం రాత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు భోజనం వడ్డించారు.

సమర్థవంతంగా ఎన్నికల విధులు : కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షుణ్ణంగా చదివి, అవగాహన చేసుకుని, ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఎన్నికల అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ లో వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికలకు సంబంధించి 16 అంశాల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలంటే ఎన్నికల సంఘం నిబంధనలు, రిటర్నింగ్ అధికారుల హ్యాండ్ బుక్ క్షుణ్ణంగా చదవాలని సూచించారు. ఎన్నికల నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో పక్కా కార్యాచరణతో ఎన్నికల విధులు నిర్వహించినప్పుడే విజయవంతం



మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

కాగలరని, అన్నారు. నిబంధనలు అమలులో ప్రతి అంశంలో చెక్ లిస్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అందరూ గత ఎన్నికలలో అనుభవం గలవారే, కానీ అన్ని తెలుసులే అనే అతి విశ్వాసం వలదన్నారు.జిల్లాలో ఏర్పాటుచేసిన 1763 పోలింగ్ కేంద్రాలలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన 390 పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్, అదనపు బందోబస్తు ఏర్పాటు చేయవలసి ఉంటుందన్నారు. వెబ్ క్యాస్ట్ నిర్వహణకు నోడల్ అధికారిని నియమించాలని కలెక్టర్ ఎన్నికల విభాగం అధికారులకు కలెక్టర్ సూచించారు. అదనపు బందోబస్తు ఏర్పాట్ల కోసం 3 కంపెనీల సిఐఎస్ఎఫ్ బందాలు జిల్లాకు చేరుకున్నాయని అదనపు ఎస్పీ జి వెంకటేశ్వరరావు కలెక్టర్ కు వివరించారు. ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, ఏఎస్పి జి.వెంకటేశ్వరరావు, రిటర్నింగ్ అధికారులు పి వెంకటరమణ, డి రాజు, ఎం వాణి, పి పద్మావతి, శ్రీదేవి, బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.



కిట్టు ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పేదల కోసం జగన్మోహన్ రెడ్డి వినూత్న సంక్షేమ పథకాలు అమలు చేశారని దానికి రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలే నిదర్శనమని మచిలీపట్నం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. గడపగడపకు సంక్షేమం కార్యక్రమంలో భాగంగా శనివారం మచిలీపట్నంలోని 48వ డివిజన్ నిజాంపేటలో స్థానిక డివిజన్ ఇంచార్జ్ శింగంశెట్టి గోపి విశ్వ చంద్ (చందు), మచిలీపట్నం పార్లమెంటరీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ తనయుడు రామ్ చరణ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్' కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చేందుకు టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ప్రతినెల రూ.3వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వనన్నట్లు గన్నవరం నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి జ్ఞానేశ్వరి తెలిపారు. గన్నవరం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను గన్నవరం నియోజకవర్గ అభివద్ధికి తన భర్త వెంకట్రావు చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అధికమైందని, పారిశ్రామిక రంగం వెనుకబడటంతో ఈ సమస్య తీవ్రంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి



భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరావు, టౌన్ అధ్యక్షుడు జస్థి శ్రీధర్, రాష్ట్ర నాయకులు దొంతు చిన్న, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, ఎంపీటీసీ సభ్యులు మద్దినేని వెంకటేశ్వరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మెడేపల్లి రామ పాల్గొన్నారు.

వాకర్ అసోసియేషన్ అధ్యక్షునిగా కిషోర్

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కె.వి.ఆర్ కిషోర్, కార్యదర్శిగా యల్. సురేంద్ర, కోశాధికారిగా బి.



బ్రహ్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారని వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రసాద్ తెలిపారు. కార్య నిర్వాహక కమిటీ సభ్యులు తిరివీధి వెంకయ్య, జాస్తి పిచ్చయ్య, ముక్కామల సుబ్బారావు, ఎండి గౌసాని, నిడమర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ నెల 9న నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేస్తుందన్నారు. కొత్త కమిటీ రెండేళ్ల పాటు కొనసాగుతుందని ఆయన తెలిపారు.



కృత్రిమ మేధోశక్తితో పురోగతి : కుమారి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృత్రిమ మేధా తో విద్యా, వైద్య రంగాలలో పురోగతి సాధించవచ్చని జాతీయ సాంకేతిక శిక్షణా, పరిశోధక సంస్థ (చెన్నై) చైర్మన్ ఆచార్య వి ఎస్ ఎస్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కృష్ణా విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల లో 'ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ' పై నిర్వహించిన అతిధి ఉపన్యాస కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. మానవ దైనందిన జీవితంలో కృత్రిమ మేధా కీలకపాత్ర పోషిస్తుంది అని చెప్పారు. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ రంగాల్లో కూడా కత్రిమ మేధా దోహదపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ ఆచార్య సుందర కృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమారి పాల్గొన్నారు.

రోబోటిక్, ఇన్నోవేటివ్ సర్జరీలో మణిపాల్‌కు ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వైద్య రంగానికి విశిష్ట సేవలందిస్తున్న మణిపాల్ విజయవాడ మరో కీలక అవార్డును అందుకుందని, రోబోటిక్, ఇన్నోవేటివ్ సర్జన్స్ అసోసియేషన్ ఇటీవల మణిపాల్‌కు రోబోటిక్, ఇన్నోవేటివ్ సర్జరీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును గత నెల 7న అందజేసిందని మణిపాల్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మణిపాల్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సురేంద్ర జాస్తి, సుధాకర్ కంటిపూడి సారథ్యంలో గత ఎనిమిది నెలల్లో 150 శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ఈ అవార్డు లభించిందని చెప్పారు. రోబోటిక్ సర్జరీ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని మణిపాల్ ఆసుపత్రి ఈ శస్త్రచికిత్సలు చేయడానికి అధునాతన శస్త్రచికిత్స పరికరాలతో ముందుకు వచ్చిందని తెలిపారు. పిత్తాశయం, అపెండిక్స్, హెర్నియా, బేరియాట్రిక్, కొలొరెక్టల్, లివర్ సర్జరీ, హిస్టెరెక్టమీ, అండాశయ సిస్ట్, ప్యాంక్రియాస్ సర్జరీలతో సహా 150 రోబోటిక్ సర్జరీలను వంద శాతం విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. డాక్టర్ సురేంద్ర జాస్తి మాట్లాడుతూ మణిపాల్ ఆసుపత్రి అందించిన సాంకేతికతతో అసమానమైన కచ్చితత్వం, భద్రతతో క్లిష్టమైన విధానాలను నిర్వహించడానికి వీలు కలిగిందన్నారు. రోబోటిక్, ఇన్నోవేటివ్ సర్జరీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా గుర్తింపు పొందడం, అత్యున్నత ప్రమాణాల సంరక్షణను అందించడంలో తమ బాధ్యత పెరిగిందన్నారు.

కలెక్టర్‌ను కలిసిన రెవెన్యూ ఉద్యోగులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి కె బాలాజీని ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ కష్ణా జిల్లా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో జిల్లా రెవిన్యూ అసోసియేషన్ (అసోసియేట్) అధ్యక్షులు పేపేటి సత్యనారాయణ, కార్యదర్శి శ్యామ్ నాథ్, కోశాధికారి శివశంకర్, వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు రాధా, సుభాన్ బి, సుభాష్ .పి శ్రీనివాస్, అక్బర్ ఖాన్, నాగరాజు, తూము వెంకటేశ్వరరావు, టి.శేఖర్, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు, త్రినాథ్, గౌతమ్, లక్ష్మీనారాయణ ఉన్నారు.




మోపిదేవిలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి సెంటర్‌లో కూరగాయల దుకాణాల వద్ద రైతులతో మమేకమై త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల గురించి స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు శనివారం చర్చించారు, ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఏ రైతుకు ఆయినా మేలు జరగాలి అంటే వైసిపి ప్రభుత్వం మళ్లీ రావాలని, వైసిపి రైతుల ప్రభుత్వం అని, 2019-2024 మధ్య రైతులందరూ సంతోషంగా, ఉన్నారని, టీడీపి ప్రభుత్వంలో సాగు,త్రాగు నీటి అనేక ఇబ్బందులు పడేవారని, టీడీపి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా రైతు ఆత్మహత్యలే అని, కాబట్టి త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు.



మద్దతుదారులను కలిసిన వడ్డాది

ప్రజాశక్తి-గుడివాడ: ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గుడివాడ నియోజవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్డాది గోవిందరావు(రాజేష్) స్థానిక అటోనగర్‌లోని శ్రీ శ్రీనివాస ఇంజనీరింగ్ వర్క్స్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ నుగలాపు వెంకటేశ్వరావును కలిసి మద్దతును కోరారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తమ మాజీ నాయకుడు నూగలాపు వెంకటేశ్వరరావు తనకు గురువుతో సమానమన్నారు. వచ్చే ఎన్నికల్లో తన గెలుపునకు కృషి చేయాలని కోరారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్‌పార్టీ గుర్తు అయిన హస్తం గుర్తుపై ఓటు వేయాలని కోరారు.



'వ్యాపారులను కించపర్చేలా మాట్లాడటం దారుణం'

ప్రజాశక్తి-గుడివాడ : వ్యాపారస్తులను చిల్లరకొట్టు నిర్వహించే వారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడటం మంచి పద్ధతి కాదని వైసిపి రాష్ట్ర ఆర్యవైశ్య కమిటి నాయకులు దుడ్డు వెంకటేశ్వరరావు, కొల్లిపర సాయిసుబ్రహ్మణ్యం పట్టణ ప్రముఖుడు రఘుబాబులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక ఏలూరురోడ్డులోని వైసిపి ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సభలో చంద్రబాబు నాయుడు చిల్లరకొట్టు వ్యాపారం చేసే వారు గంజాయి అమ్మకాలు చేస్తున్నారని మాట్లాడటం వ్యాపారస్తులను కించపర్చడమేనన్నారు. ఈ సమావేశంలో నాయకులు టివి రమణకుమార్, నారాయణ, బాలకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నాని ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-గుడివాడ : మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) శనివారం స్థానిక 22, 26వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి వెళ్లి గత 20 సంవత్సరాలుగా గుడివాడ అభివృద్ధికి చేసిన పనులు చూసి, వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో ప్రతి ఇంటికి వెళ్లి జగన్‌మోహనరెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధిని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పసలాది శేఖర్, రావులకొల్లు నాగమల్లేశ్వరరావు, వీరిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు : సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-ఉంగుటూరు: హమాలీ కార్మికులకు సంక్షేమ పథకాలతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పని భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ఆత్కూరు గ్రామంలో శ్రీ శ్రీనివాస హేచరీ ఫీడ్ మిక్స్ ప్లాంట్ హమాలీ కార్మికుల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికుల శ్రమ ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది అని ఇంతటి ఆదాయాన్ని సమకూర్చే హమాలీ కార్మికులకు కనీస రక్షణ లేదని, రక్షణ కల్పించాలనే ఆలోచన కూడా ఈ ప్రభుత్వం చేయడం లేదని అన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టివి లక్ష్మణస్వామి మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో ఏదైనా పోరాటం ద్వారా మాత్రమే సాధించుకున్నామన్నారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు కావాలంటే మరో పోరాటమే మార్గమన్నారు. అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎం.ధర్మారావు, జ. రాజకుమార్, ఉపాధ్యక్షుడు, కార్యదర్శిగా జి బాబూరావు, కె ప్రదీప్, కోశాధికారిగా పి.ప్రతాప్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కోశాధికారి సుబ్రహ్మణ్యం

కార్యక్రమంలో సిఐటియు ఉంగుటూరు మండల ప్రధాన కార్యదర్శి కడవకొల్లు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల తనిఖీ

సిబ్బందికి అధికారులు సూచనలు



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్, మైలవరం ఆర్‌వో పి.సంపత్ కుమార్ వివిధ సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండ, మూలపాడు, త్రిలోచనపురం, తుమ్మలపాలెం, గుంటుపల్లి గ్రామాల్లోని 16 పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. శనివారం మైలవరం మండలం వెల్వడం గ్రామంలోని ఆరు పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. మైలవరం మండలంలోని మొరుసుమిల్లి అంతర్రాష్ట్ర బోర్డర్ చెక్‌పోస్టును కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రలోభాలకు తావులేని, స్వేచ్ఛాయుత, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పర్యవేక్షణలో ఏర్పాట్లు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. చేయవల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తున్నట్లు వెల్లడించారు. భద్రతా చర్యలు, వెబ్‌క్యాస్టింగ్ తదితరాలపై మార్గనిర్దేశనం చేస్తున్నట్లు తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘాను పటిష్టం చేశామన్నారు. నగదు, మద్యం, గంజాయి తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకున్నట్లు జెసి తెలిపారు.

ధరలను అదుపు చేసేది కమ్యూనిస్టులే : సిపిఐ



ప్రజలను కలిసి మాట్లాడుతున్న కోటేశ్వరరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలను అదుపు చేసేది కమ్యూనిస్టులేనని సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్, సిపిఎం బలపరిచిన సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి జి.కోటేశ్వరావు శనివారం 34 డివిజన్‌లో ప్రచార పాదయాత్ర సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రూ.60లు ఉన్న పెట్రోలును రూ.112లకు, గ్యాస్ ధర రూ.410 నుండి రూ.1200లకు, నిత్యావసర ధరలను 80 శాతం పెంచారని అన్నారు. ఎన్నికల ముందు గ్యాస్‌కు రూ.100 తగ్గించి ఓట్లు రాబట్టాలని కుటిల ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్, సిపిఎం బలపరిచిన పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న నన్ను ఆదరించాలని స్థానికులను కోటేశ్వరరావు కోరారు. ప్రచార పాదయాత్ర లోటస్ వద్ద ప్రారంభమై, కేదారేశ్వర పేటలో అన్ని రోడ్లు కవర్ చేస్తూ, ఖుద్దూస్ నగర్ మీదుగా ఎర్రకట్ట మసీదు వద్ద ముగించారు. ఈ కార్యక్రమంలో నక్క వీరభద్రరావు, కె వి.భాస్కరరావు, కొట్టు రమణారావు, బుట్టి రాయప్ప, మూలి సాంబశివరావు, కె.ఆర్.ఆంజనేయులు, పంచదార్ల దుర్గాంబ, ఓర్సు భారతి, డి సీతారావమ్మ, లంక గోవిందరాజులు, అయ్యప్ప, కాళ్ల చిన్నప్ప, సాయి, యువజన, విద్యార్థి, మహిళ సంఘ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం 46వ డివిజన్ ప్రచారానికి సంఘీభావంగా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ వీరంకి రామచంద్రరావు, ఏఐసీసీ మాజీ కార్యదర్శి బషీర్ అహ్మద్ ప్రచారంలో పాల్గొన్నారు. పాల ప్రాజెక్టు వద్ద ప్రారంభమైన ప్రచార పాదయాత్ర సయ్యద్ అప్పలస్వామి కాలేజీ వెనుక భాగం నుండి భీమనవారి పేట కొండ ప్రాంతం అడ్డరోడ్డు మీదుగా కలర ఆస్పటల్ వద్ద ముగించారు. ఈ కార్యక్రమంలో కుర్ర శివకుమార్, డి.వి.రమణబాబు, ఈశ్వర్, శ్రీను, సింగంశెట్టి మోహన్ ప్రసాద్, దుర్గారావు, న్యాయవాది షరీఫ్, డి సూరిబాబు, చింతాడ పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో నాని, ఆసిఫ్



ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, పంజా సెంటర్ వద్ద, ముసాఫిర్ ఖానాలో ఎం.యస్.పంచ్ తన్ రాహే హఖ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దావతే ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి షేక్ ఆసిఫ్‌తో కలిసి పాల్గొన్న విజయవాడ పార్లమెంట్ వైసిపి అభ్యర్థి ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందుకు హాజరైన ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపవాసాలు ముగించుకున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును అందించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ ప్రపంచంలో భక్తి, శ్రద్ధలతో, శాంతి నెలకొనాలని, ఐకమత్యం పరిడవిల్లాలని ఉపవాసాలు ఉండే మాసం రంజాన్ మాసం అని అన్నారు. సంపాదించుకున్న దాంట్లో, కొంత అవసరంలో ఉన్నవారికి తిరిగి ఇచ్చే పండుగ రంజాన్ ప్రత్యేకత అన్నారు.

సంక్షేమానికి మారుపేరు గత టిడిపి ప్రభుత్వం

4వ డివిజన్‌లో గద్దె అనూరాధ ప్రచారం



మహిళలతో గద్దె అనురాధ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టిడిపి అంటేనే అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ అన్నారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గం పరిధిలోని 4వ డివిజన్ పరిధిలోని ప్రశాంతినగర్‌లో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనూరాధ మాట్లాడుతూ టిడిపి అభివృద్ధికి చిరునామా అన్నారు. గద్దె రామమోహన్ హయాంలో వేసిన రోడ్లపైనే తాము నడుస్తున్నామని, తామంతా గద్దె రామమోహన్‌కు మద్దతుగా ఉంటామని ప్రజలు చెప్తున్నారన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో రూ.2350 కోట్లతో అభివృద్ధి పనులు చేశారన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున సంవత్సరానికి రూ.18వేలు అందజేస్తామని అన్నారు. ప్రతి మహిళకు ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందచేయడమే కాకుండా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, గొల్లపూడి నాగేశ్వరరావు, రత్నం రమేష్, సలిమిశెట్టి రాజామణి తదితరులు పాల్గొన్నారు.



చిన్నారికి 'దీవెన' సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆరు సంవత్సరాల చిన్నారి రిషిత చికిత్స నిమిత్తం దీవెన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.15 వేలు ఆర్థిక సాయం అంద జేశారు. రామ లింగేశ్వర నగర్‌లో చిన్నారి రిషిత కుటుంబం నివాసం ఉంటుంది. రిషిత తండ్రి జాజుల నాగకృష్ణ ఫొటోగ్రాఫర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రిషితకు కీమోథెరపీ చికిత్సకు ఆర్థిక సాయానికి దీవెన ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. దీంతో శనివారం దీవెన ఫౌండేషన్, విజయవాడ సిటీ పోలీస్ వారి తరపున చెక్కును గ్రూప్ సభ్యులు ఇన్‌స్పెక్టర్ పటమట మోహన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, ఫణీంద్ర, హాస్పిటల్‌కి వెళ్లి అందజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న పోతిన మహేష్

భవిష్యత్ కార్యాచరణపై మహేష్ సమావేశం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భవిష్యత్ కార్యాచరణపై జనసేన కార్యకర్తలతో ఆ పార్టీ వెస్ట్ ఇన్‌ఛార్జి పోతిన మహేష్ ఆయన కార్యాలయంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఇంకా సమయం ఉందని, పశ్చిమ సీటు జనసేన పార్టీ తరపున తనకు కేటాయించాలని కోరారు. పవన్ కళ్యాణ్ ఫొటోను కూటమి కరపత్రికల్లో సరిగా ముద్రించడం లేదని, అవమానిస్తే తట్టుకోలేకపోతున్నామని అన్నారు. సీటు రాని వ్యక్తి పోతిన మహేష్ దగ్గర జనాలున్నారని, సీటు వచ్చిన వ్యక్తుల దగ్గర జనాలు లేరని తెలిపారు. ఈ సందర్భంగా నాయకుల కార్యకర్తల పెద్దల అభిప్రాయాలను భవిష్యత్ కార్యాచరణపై అభిప్రాయాలను తెలుసుకున్నారు.

ఇవి సెక్టార్‌పై అవగాహన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొత్తపేటలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్)లో ఈ ఈ ఈ విద్యార్థులకు ఈ.వి సెక్టార్లో ఉద్యోగ అవకాశాలపై శనివారం అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జెడ్.ఎఫ్. టెక్నాలజీస్ హైదరాబాద్ కు చెందిన డా. సోమలక్ష్మి వెంకట శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుత ఈఈఈ విభాగంలో ఉన్న విద్యార్థులు రాబోయే రోజుల్లో, సాఫ్ట్వేర్, హార్డ్‌వేర్ రంగాల్లో వారికి ఎటువంటి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయో అనే అంశంపై విద్యార్థులకు తెలిపారు. వాటికి ఎలా సిద్ధపడాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. జె.లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ఈఈఈ విభాగాధిపతి డా.బాలకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేస్తూ విద్యార్థులకు ఉన్న జిజ్ఞాసను మరింత మెరుగుపరుచుకోవాలన్నారు. వారి ఆలోచనలను ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానానికి జోడించి సమాజానికి, పరిశ్రమలకు ఉపయోగపడేలా రూపొందించాలని తెలిపారు.





విరాళమిస్తున్న దాత

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ముష్టికుంట గ్రామానికి చెందిన బంధం నాగభూషణం శనివారం ఆలయ అధికారులకు రూ.10,116లు విరాళం అందించారు. ఖమ్మంకుచెందిన వీరమాచినేని సురేష్, చంద్ర లిఖితదంపతులు స్వామి వారి బంగారపు తల పాగా నిర్మాణానికి రూ.10వేలు విరాళాన్ని అందించారు. అనంతరం దాతలకు శేష వస్త్రాలు ప్రసాదాలు అందజేశారు.

ఏ సామాజిక వర్గానికీ వ్యతిరేకం కాదు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - కంచికచర్ల : తాము ఏ సామాజికవర్గానికీ వ్యతిరేకం కాదని నందిగామ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. గడపగడపకూ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఓ ప్రధాన సామాజిక వర్గానికి తాము వ్యతిరేకమని కొందరు తమ మీద కావాలని బురద జల్లుతున్నారన్నారు. వైసిపి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పార్టీలకతీతంగా తమతో ఎందరో పనులు చేయించుకున్నారని, అంతేగాక టిడిపిలో ఉన్న ప్రధాన సామాజిక వర్గం నాయకులు కూడా తమతో పనులు చేయించు కొని, ఆర్థికంగా కూడా లబ్ధి పొందారని అయినప్పటికీ తమను విమర్శించటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

ఎన్నికలపై అవగాహన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని నాగులూరు గ్రామంలో మండల స్థాయి అధికారులు ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మైలవరం సబ్ డివిజన్ ఎసిబి మురళీమోహన్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కిషోర్ బాబు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మీ, ఎస్ గోవింద్ పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయానికి రాష్ట్ర హై కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ వి.గోపాల కష్ణ రావు శనివారం కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనార్థం విచ్చేయగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఇఇ ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేశారు.



మట్టికుండలకు గిరాకీ

ప్రజాశక్తి-గన్నవరం: వేసవిలో ఎండల తీవ్రత పెరగడం వల్ల చల్లటి నీరు ఇచ్చే మట్టి కుండలకు గిరాకీ పెరుగుతోంది. సామాన్యుల నుండి మధ్యతరగతి వరకు కుండలుకొనుగోలు చేసే పనిలో ఉన్నారు. ఎర్రటి మట్టి కుండలోని చల్లటి నీటినితాగి ఆరోగ్యానికి మంచిదని వైద్యులు చెబుతు న్నారు. ఫ్రిజ్లో నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు రావడానికి అవకాశం ఉంటుం ది. మట్టికుండలో నీటితో ఎలాంటి సమస్యలు రావనేది అక్షర సత్యం. అందువల్ల మార్కెట్లో మట్టి కుండలకు డిమాండ్ వస్తుంది. దీనికి మరోపేరు పేదోడి ఫ్రిజ్. వేసవి వచ్చిందటే సావ న్యులు కుండలను ఆశ్రయిస్తారు. దీంతో వాటికి డిమాండ్ ఏర్పడుతోంది. కుండలు నాలుగ సైజుల్లోమార్కెట్లో లభిస్తాయి. ఐదు లీటర్లనీరు పట్టేది. దాని ధర 50 రూపాయలు. పది లీటర్లు పట్టేది ధర వంద రూపాయలు. 12 లీటర్ల నీరు పట్టేది ధర 120 రూపాయలు. 15 లీటర్ల నీరు పట్టేదిధర రూ.150. ఇంకా పెద్దవి కావాలంటే రూ.200 నుంచి రూ.225 వర కూ ధర చెల్లించాల్సి ఉంటుంది. గన్నవరంలో నాలుగు చోట్ల మట్టి కుండలు లభిస్తాయి. సీజ న్తో సంబంధం లేకుండా వ్యాపారాలు చేస్తు న్నారు. కుండలు నిల్వ చేయడం కష్టమని, ఎద్దై న ఒకటి పగిలితే ఆర్థికంగా నష్టపోవాల్సివస్తుందని వ్యాపారులు తెలిపారు అందుకే సీజన్లో విక్రయించే వాటి ధరలను కాస్త పెంచి విక్రయిస్తుంటామని చెబుతున్నారు. ఏదేమై నాకుండ ల ధరలకు క్రమంగా రెక్కలు వస్తున్నాయని సామాన్యులు అంటున్నారు. సమాజంలో ప్లాస్టిక్ వాడకం పెరగటంతో అనాధి గా ఉన్నకుమ్మరి వత్తి కార్మికులకు ఆదరణ లేకుండా పోతుంది వారంతా వేరే వత్తులోకి వెళ్తున్నారు. వేసవిలోకుండలను తయారు చేస్తుంటారు.



ఒకప్పుడు గొల్లనపల్లి, గోపవరపుగూడెం, సూరంపల్లి, గన్నవరం, కేసరపల్లి గ్రామాల్లో వత్తిదా రులు ఉండేవారు. ప్రస్తుతం ఒకటి రెండు గ్రామాల్లో మాత్రమే ఉన్నారు. కుండల తయారీకి వినియోగించే ముడి సరకు ధరలు పెరగడంతో గిట్టుబాటు కావడం లేదని అంటున్నారు. క ల వత్తిని వదులుకోలేక సీజన్లో చేస్తున్నామని చెప్పారు. కుండ తయారుచేసి మార్కెట్లోకి తీసుకెళ్లడానికి రూ.70 పెట్టుబడి అవుతోందని, ఐదురూపాయలు వేసి రూ.75 ఇస్తామని త యారీదార్లు తెలిపారు. దానిని వ్యాపారులు తమకిష్టమైన రేట్లకు అమ్ముతారు. పగిలిపోయే వాటి నష్టాలను జనాలపైనే వేస్తుంటారు. కుండలుతక్కువగా వస్తే తయారీదార్లే రూ.100 వరకు తీసుకుంటారు. అపుడు వ్యాపారులు రూ.50 వేసి రూ.150కి అమ్ముతారు.

మట్టి కుండలోని నీరు ఆరోగ్యం

ఎలక్ట్రికల్ ఫ్రిజ్ ఆరోగ్యానికి హని కరమని వైద్యులు చెబుతారు. దాంట్లోని నీరు తాగితే ఆరో గ్య సమస్యలు వస్తాయని అంటారు. అయితే మారుతున్న సమాజం లో ఫ్రిజ్లోని నీరు తాగ దానికి ఆసక్తి చూపుతారు. చల్లటి నీరు తాగాలంటే ఫ్రిజ్ కావాలనే పరిస్థితి వచ్చింది. మార్కె ట్లో వాటి రేట్లు వేలల్లో ఉండటంతో సామా న్యులు వాటి జోలికి వెళ్లడం లేదు. కుండలో నీ రు తాగితే శ్రేష్టమని పెద్దలు చెబుతారు. కుండలో నీరు తాగితేరోగాలు రావని అంటారు. అ ది నిజమనితెలిసినా ఎవ్వరూ దాని గురించి ఎవ్వరూ పట్టించుకోవటం లేదు. ఆర్థికంగా ఉన్న వారంతా కరెంటు ఫ్రిజ్లోనే వాడుతున్నారు. దీనితో కుండల తయారీదార్లకు మనుగడ లేకుండా పోతుంది. అయితే పేదలున్నంత కాలం కుండలకు డిమాండ్ ఉంటుంది. దీనితో కుండల తయారీదార్లకు మనుగడ లేకుండా పోతుంది. అయితే పేదలున్నంత కాలం కుండలు ఉండాయి.ఎండలు ముదరటంతో కుండలకు గిరాకీ ఏర్పడింది. వ్యాపారులు వాటి ని విక్రయించటం ద్వారా జీవనం సాగిస్తున్నారు. గన్నవరం పట్టణంలోనాలుగు కుటుంబాల మట్టిపాత్రలు, కుండలు అమ్ముతున్నారు. వేసవిలో వ్యాపారం బాగుంటుందనీ, మిగతారోజు ల్లో పెద్దగా ఉండడంటుని చె ప్పారు. కుండ వంద నుంచి 150 రూపాయులు ఉంటుంది. ఎండలు పెరగడం వల్ల మట్టి కుండల కొనేందుకు జనాలు ఎగబడుతూనే ఉన్నారు. వ్యాపారులు అధికంగా రేట్లు చెప్పి జనాల జేబులు ఖాళీ చేస్తున్నారనే విమర్శ ఉంది. కుండలో మంచినీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్యకరమైన ఉపయోగాలు ఉన్నాయని వైద్యులు చెప్తున్నారు.

యార్లగడ్డ మాటలు సరికాదు : తోట

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గంలో వైసీపీని ఖాళీ చేస్తానని టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు చెప్పడం సరి కాదని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య తెలిపారు. శనివారం గన్నవరం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సేవలు చేసిన వారికి అండగా నిలుస్తారని తెలిపారు. సేవల్లో వంశీతో పోటీ పడాలన్నారు. ఈసారి ఎన్నికల్లో నియోజకవర్గంలో 30 వేల ఓట్ల మెజార్టీతో వంశీ గెలవబోతున్నారని చెప్పారు. కందిమళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఎన్నికల తర్వాత టిడిపి కనుమరుగవుతుందన్నారు. సూరంపల్లి గ్రామంలో యార్లగడ్డ మాట్లాడుతూ వైసీపీకి డిపాజిట్ రాకుండా చేస్తానని అనడం విడ్డురంగా ఉందన్నారు.

నవభారత్ హైస్కూల్లో రంజాన్ ఫెస్ట్



ప్రజాశక్తి-గన్నవరం: మండలంలోని ముస్తాబాద నవభారత్ హై స్కూల్లో శనివారం రంజాన్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ షేక్ ఇమామ్ మాట్లాడుతూ భారతదేశం లౌకిక రాజ్యమని పరమత సహనం అనేది పాటించాలని, అన్ని మతాల వారిని గౌరవించాలని సూచించారు. అందుకోసం పాఠశాల యందు సెమీ క్రిస్మస్, సంక్రాంతి సంబరాలు, రంజాన్ ఫెస్ట్ వంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులలో మతసామరస్యాన్ని పెంపొందించడానికి కషి చేస్తున్నామన్నారు. మేడం జాకీర సుల్తానా మాట్లాడుతూ రంజాన్ మాసం విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులందరికీ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.



250 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-పెదపారుపూడి: పేద ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని డివిజనల్ కమాండర్ మేజర్ ఇంటి దేవ ఎబినేజర్ డిడి డబ్ల్యూఎం పద్మావతి అన్నారు. శనివారం మండల కేంద్రమైన పెదపారుపూడి దేవాలయంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం ఎబినేజర్ మాట్లాడుతూ రక్షణ సైన్యం 147 దేశాల్లో పనిచేస్తుందని విద్యా వైద్య సామూహిక సేవలు అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బంద రీచర్చ్ ఆఫీసర్ అండ్ సైన్స్ సిట్ డాక్టర్ హిరణ్ కుమార్ రీచార్జ్ ఆఫీసర్ అండ్ సైంటిస్ట్ వారి యొక్క బృందం ఈ మెడికల్ కాంపులో పాల్గొని అనేకమంది రోగులను పరీక్షించి వారికి షుగర్ బీపీ మరియు ఇతర వ్యాధులకు మెడిసిన్ ఉచితంగా సుమారు 250 మంది ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నత్తా నీలంబ్ర కుమార్ జోసఫ్ సంఘ పెద్దలు జోసెఫ్ నత్తా భూషణ కుమార్ భాస్కరరావు డి వై ఎస్ ప్రభుదాస్ బోడ డానియల్ పాల్గొన్నారు.

సిసి కెమెరాలు ఏర్పాటు చేయరూ..!

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి గ్రామపంచాయతీలోని రైతు బజార్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. రైతు బజార్లో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం కూరగాయలు కొనేందుకు వచ్చే వినియోగదారులు సీసీ కెమెరాలు లేక ఒకరి బైక్ నీ మరొకరు బైక్ అనుకోని తీసుకొని వెళ్ళిపోతున్న సంఘటనలు జరుగుతున్నాయి. రైతు బజార్ నుంచి సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు నిర్వహణపై ప్రత్యేకంగా విజ్ఞప్తులు ఉన్నాయి. వారాంతరపు రోజుల్లో సెల్ ఫోన్లు, పర్సులు పోతున్నాయని బాధితులు పోలీసులకు ఫిర్యాదు లు చేస్తున్నారు. ఫిర్యాదుదారుల పరిష్కారం కోసం సిసి టీవీ ఫుటేజ్ ని పోలీస్ లు అడుగుతున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయమని రైతు బజార్ యాజమాన్యానికి విన్నవించినా స్పందించడం లేదని వినియోగదారులు పోలీస్ సిబ్బంది విచారం వ్యక్తం చేస్తున్నారు. యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి చల్లపల్లి రైతు బజార్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజల బైక్ లు, ఇతర సామాగ్రి పోకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి : జ్ఞానమణి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: సేవ చేసే అలవాటు వున్న వారు సంతప్తికరమైన జీవితాన్ని గడుపుతారని కష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.జ్ఞానమణి అన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ సహకారం తో ఐక్యం ఫౌండేషన్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను ఉపకులపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాదానం, రక్తదానం, అన్నదానం, శ్రమదానం అన్ని సేవా కార్యక్రమాలలో భాగమేనని విద్యార్థి దశ నుండే సేవా గుణం అలవర్చుకోవాలని పేర్కొన్నారు. జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి ఏ వెంకటరావు మాట్లాడుతూ ఒక ప్యాకెట్ రక్తంతో ముగ్గురు ప్రాణాలు కస్పాడవచ్చని చెప్పారు. అందువల్ల యువత రక్త దానం చేయడం కోసం ముందుకు రావాలని కోరారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సహాయ ఆచార్యులు డా పి పావని మాట్లాడుతూ కొన్ని వ్యాధుల బారిన పడిన వారికి నెల నెల తప్పకుండా రక్తం ఎక్కించవలిసిన అవసరం ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కష్ణ, ఐక్యం ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ఏ శ్వేతా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు స్వరూపా, కవిత, గోపి తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 60 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.

కార్మికులకు అండగా నిలిచే అభ్యర్థులను గెలిపించండి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-గన్నవరం

కార్మికుల సమస్యలపై సమరశీలంగా పోరాటం చేస్తూ పేదలకు ఏ సమస్య వచ్చిన ముందు నిలబడే సిపిఎంను గెలిపించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. నిడమానూరు గ్రామంలోని సివిల్ సప్లై గోదాముల్లో పనిచేస్తున్న కార్మికులను శనివారం ఆయన కలిసి మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగం అనేది ఉండదని, ఉద్యోగులు, కార్మికుల బతుకులు రోడ్డున పడతాయని హెచ్చరించారు. మోడీ ప్రభుత్వాన్ని, టిడిపి కూటమి పార్టీలను, వైసీపీని ఓడించాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా నాయకులు ఎం.హరిబాబు మాట్లాడుతూ దేశాన్ని బిజెపి ప్రభుత్వం నాశనం చేస్తుందని, దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో వెనుకబడి ఉందని అన్నారు. ప్రజా సమస్యలపై పని చేసే కమ్యూనిస్టులకు అండగా ఉండాలని తెలిపారు. పేదల సమస్యలు తెలుసుకొని వారి కోసం పోరాడే సిపిఎం నాయకులకు మద్దతు తెలపాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ బీజేపీపై పోరాడే కమ్యూనిస్టులు, లౌకిక శక్తులకు మద్దతు ఇవ్వాలని, సామాజిక న్యాయం కోసం జరిగే ఉద్యమంలో సిపిఎంను బలోపేతం చేయాలని కోరారు. కార్మికులు అందరూ కమ్యూనిస్టులకు మద్దతుగా నిలవాలన్నారు. సిఐటియు రాష్ట్ర నాయకులు ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు

టిడిపి, వైసిపిపై సిఇసికి వైసిపి ఫిర్యాదు

ప్రజాశక్తి - విజయవాడ : తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన పాటలు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనాకు శనివారం ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఫిర్యాదు చేశారు. ఈమేరకు వెలగపూడి సచివాలయంలో ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. అనంతరం ఎంఎల్‌ఎ విష్ణు మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే మార్కాపురం, ఎమ్మిగనూరు, బాపట్ల సభలలో చంద్రబాబు వాడిన భాషపై ఈసీ నోటీసులు ఇచ్చిందని, అయినా తీరు మారకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. పైగా ఆ తర్వాత జరిగిన బహిరంగ సభలలో గంజాయి ఫ్యామిలీ, శవ రాజకీయాలు అంటూ దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దీనిపై ఈసీకి మరోసారి ఫిర్యాదును అందించినట్లు తెలిపారు. అలాగే ఐ-టీడీపీ వెబ్ సైట్లో ముఖ్యమంత్రిని కించపరుస్తూ.. 'సైకో పోవాలి - సైకిల్ రావాలి' అనే పాటను పదేపదే ప్రదర్శిస్తున్నారని ఈసీ దష్టికి తీసుకువెళ్లారు. నరసాపురం సభలోనూ ఆ పాట ప్రదర్శించిన సమయంలో బాబు హావభావాలు జుగుప్సాకరమని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలకు ఓ భరోసా కల్పించాల్సిన నేతలు.. ఈవిధంగా దిగజారి ప్రవర్తించడాన్ని ఆయన తప్పుబట్టారు. పైగా ఆ పాటలో కులాలు, మతాల ప్రస్తావన ఉండటంపై ఎన్నికల కమిషన్ దష్టికి తీసుకువెళ్లినట్లు మల్లాది విష్ణు తెలిపారు. ముఖ్యమంత్రిని కించపరిచేలా ప్రదర్శిస్తున్న పాటను తక్షణమే నిలుపుదల చేయాలని కోరినట్లు చెప్పారు. అదేవిధంగా సీమ చెల్లెమ్మ పాటపై కూడా ఫిర్యాదును అందించినట్లు పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీలకు ఒక అజెండా అంటూ లేదని.. కేవలం ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోయడం, అధికార పక్షాన్ని దుర్భాషలాడటానికే ప్రతిపక్షాలు పరిమితమయ్యారని మండిపడ్డారు. అంతేకానీ ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన కూటమి నేతలకు ఏమాత్రం లేదని నిప్పులు చెరిగారు. మరోవైపు రాష్ట్రంలో పనిచేస్తున్న ఐపీఎస్ అధికారులపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అక్కసు వెళ్లగక్కుతున్నారని విష్ణు విమర్శించారు. నిష్పక్షపాతంగా పనిచేస్తున్న 22 మంది అధికారులకు రాజకీయ రంగు పులమడం ఏమాత్రం సరికాదన్నారు. అరకొర సీట్లలో పోటీచేస్తున్న బిజెపి... రాష్ట్రవ్యాప్తంగా ఐపిఎస్ అధికారులపై ఫిర్యాదును అందించడం వెనుక ఎవరున్నారో ఈపాటికే ప్రజలు గ్రహించారన్నారు. మైండ్ గేమ్ ఆడుతూ.. అధికారులపై ప్రజలలో తప్పుడు సంకేతాలు పంపుతున్న బిజెపి అధ్యక్షురాలిపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరినట్లు చెప్పారు. అలాగే పిసిపి అధ్యక్షురాలు షర్మిల కోర్టు పరిధిలో ఉన్న వివేకానంద రెడ్డి కేసుపై బహిరంగ సభలలో పదేపదే మాట్లాడుతూ.. ఎంపీ అవినాష్ రెడ్డిపై నిందారోపణలు చేయటంపై కూడా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న చంద్రబాబు ఈపాటికే ఎన్నో అద్భుతాలు చేసి ఉండవచ్చని.. కానీ ఒక యువ ముఖ్యమంత్రితో పోటీపడలేక కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని విమర్శించారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఏనాడూ ప్రజలతో మమేకం కాలేదని, కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలనలో ప్రజలను భాగస్వాములను చేస్తూ ముందుకు సాగుతోందని అన్నారు. ఎంతమంది ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికలలో ప్రజల చల్లని దీవెనలతో 175 స్థానాలలో వైసీపీ విజయదుందుభి మోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట నవరత్నాలు కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నాగ నారాయణమూర్తి, వైసిపి లీగల్ సెల్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి ఉన్నారు.



వి నతిపత్రం అందిస్తున్న ఎంఎల్‌ఎ విష్ణు తదితరులు

ఆర్యవైశ్యలను ఇబ్బంది పెట్టేది వైసిపినే : టిడిపి

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా చిన్న చిన్న బడ్డికొట్టులోను దొరుకుతుందంటే రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా గంజాయి అమ్మకాలను ప్రోతహిస్తోందో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రావులపాలెం సభలో మాట్లాడితే దానిపై వైసిపి నాయకులు కొంత మంది ఆర్యవైశ్యులను తప్పు దోవపట్టిస్తున్నారని టిడిపి వాణిజ్య విభాగాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, బిజెపి పార్లమెంట్ జిల్లా కన్వీనర్ సూరే లక్ష్మీగాంధీ అన్నారు. శనివారం రాత్రి స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి ఎన్నికల ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యలను ఎప్పుడూ చంద్రబాబు విమర్శించడం జరగదన్నారు. ఆర్యవైశ్య మాజీ ముఖ్యమంత్రి రోశ్యయను జగన్‌మోహనరెడ్డి ఏవిధంగా బాధించారో ప్రతి ఆర్యవైశ్యులకు తెలుసన్నారు. గుడివాడలో పెద్దమల్లు ఆంజనేయులు, కొత్త శేఖర్‌లను మాజీ మంత్రి కొడాలి ఏవిధంగా ఇబ్బందికి గురిచేశారో గుర్తు పెట్టుకోవాలన్నారు. ఇప్పటికైనా ఆర్యవైశ్యులు వైసిపి ఏ విధంగా వ్యాపారస్థులను బాధించిందో గుర్తు పెట్టుకుని చంద్రబాబుకు మద్దతు తెలపాలని కోరారు.



మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు : కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో 6,7, 8 క్లైమ్ ఫారాలకు సంబంధించి పెండింగ్లో ఉన్న 3,078 దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి తెలిపారు.శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా పోలీసు అధికారులతో క్లైయిముల పరిష్కారం, ఎంసిసి నివేదికలు, ఫిర్యాదుల పరిష్కారం, ఎం సి సి ఉల్లంఘనలపై కేసులు, సి- విజిల్, పోలింగ్ కేంద్రాలు, చెక్పోస్టులు అక్రమ నగదు,మధ్యము రవాణా నియంత్రణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా నగరంలోని కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ గత వీడియో కాన్ఫరెన్స్ నుండి ఇప్పటివరకు 4,309 క్లైయిము ఫారాలను పరిష్కరించడం జరిగిందన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి కి సంబంధించి అన్ని రకాల రోజువారి నివేదికలు ఎప్పటికప్పుడు సీఈఓ కు పంపుతున్నామన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

స్టేషన్లను తనిఖీ చేశారు. శనివారం మైలవరం మండలం వెల్వడం గ్రామంలోని ఆరు పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. మైలవరం మండలంలోని మొరుసుమిల్లి అంతర్రాష్ట్ర బోర్డర్ చెక్‌పోస్టును కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రలోభాలకు తావులేని, స్వేచ్ఛాయుత, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పర్యవేక్షణలో ఏర్పాట్లు చేయడం జరుగుతోందని.. ఇందులో భాగంగా గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను సందర్శించి.. చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తున్నట్లు వెల్లడించారు. భద్రతా చర్యలు, వెబ్‌క్యాస్టింగ్ తదితరాలపై మార్గనిర్దేశనం చేస్తున్నట్లు తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘాను పటిష్టం చేయడం జరిగిందని.. నగదు, మద్యం, గంజాయి తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకున్నట్లు జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ తెలిపారు.

వార్తా కథనాలపై సిఇసికి ఐపిఎస్‌ల ఫిర్యాదు

(మొదటి పేజీ తరువాయి)

టాటా, ఎఐజి లా అండ్ ఆర్డర్ ఎం.రవీంద్రనాథ్‌బాబు కలిసి అందజేశారు. ఎన్నికల అధికారి కార్యాలయంలో ఆయనను కలిసి ఇటీవల కాలంలో ఐపిఎస్ అధికారులపై వచ్చిన సుమారు 17 నిరాధారమైన వార్తా కథనాల ప్రతులను జతచేసి వినతిపత్రం అందించారు. భవిష్యత్‌లో పోలీసు అధికారుల నిరంతర శ్రమను, త్యాగాలను, వారి నిస్వార్థ సేవలను తక్కువ చేసే విధంగా , పోలీసు వ్యవస్థను మనోవేదనకు గురి చేసేవిధంగా అవాస్తవ నిరాధార కథనాలను నియంత్రించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సీ విజిల్ ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం : డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి గడువులోగా అత్యంత కచ్చితత్వంతో పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా.. అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కేఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి తదితరులు హాజరయ్యారు. ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఆలోపు పూర్తిచేయాల్సిన కార్యకలాపాలపై సీఈవో ముకేష్ కుమార్ మీనా సూచనలు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) ఉల్లంఘనలపై సీ-విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, సీజర్స్ గ్రీవెన్స్ పరిష్కార కమిటీ పనితీరు, ఓటర్ల జాబితాకు సంబంధించి వివిధ ఫారాల పరిష్కారం, క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు తదితరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా వివిధ మార్గాల ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, నివేదిక నిర్వహణ వ్యవస్థలను సమర్థవంతంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా పోస్టర్లు, బ్యానర్ల ఏర్పాటు, వాహనాలు ఉపయోగించడం తదితరాలపై ఇప్పటి వరకు సీ-విజిల్ ద్వారా 374 ఫిర్యాదులు రాగా అన్నింటిని పరిష్కరించినట్లు తెలిపారు. ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈఎస్ఎంఎస్)ను కూడా పకడ్బందీగా నిర్వహిస్తున్నామని.. సామాన్య ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికార యంత్రాంగం, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు సమన్వయంతో వ్యవహరిస్తున్నట్లు వివరించారు. జిల్లాస్థాయి గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు సీజర్ కేసులను పరిష్కరిస్తున్నామని.. ఇప్పటివరకు 41 కేసులను రిలీజ్ చేసినట్లు కలెక్టర్ డిల్లీరావు వెల్లడించారు. వీసీ అనంతరం కలెక్టర్ డిల్లీరావు, సీపీ కాంతిరాణా టాటా.. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో జిల్లాలో ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ అమలుకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. 11 అంతర్రాష్ట్ర సరిహద్దు పోలీస్ చెక్‌పోస్టులు, 2 సెబ్ చెక్‌పోస్టులు, ఏడు ఇంటర్ డిస్ట్రిక్ట్ పోలీస్ చెక్‌పోస్టుల వద్ద నిఘా, సీజర్లపై చర్చించి.. కార్యకలాపాలు సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. సమావేశంలో నోడల్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, కె.శ్రీనివాసరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాశక్తి-చల్లపల్లి: ఉపాధి కూలీలకు దినసరి వేతనం రూ.600 ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని మంగళాపురంలో ఉపాధి హామీ కూలీలను కలిసి మాట్లాడారు. గత నెల రోజులుగా పనిచేస్తున్న వేతనాలు అందించలేదని అన్నారు. ఉపాధి కూలీలకు పంపిణీ చేయాల్సి ఉన్న అమలు జరగటంలేదని అన్నారు. పని ప్రాంతంలో షామియానా ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. 200 రోజులు పని దినాలు పెంచాలని, రెండు పూటల పని చేయాలని నిబంధనలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు బడ్జెట్ పెంచకపోవడం కూలీల మోసం చేసినట్టే అని ఆరోపించారు. ఆన్లైన్ మస్తాన్ విధానం వల్ల కూలీలు నష్టపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఆ విధానాన్ని రద్దు చేయాలన్నారు.

ఉయ్యూరు: ఉపాధి హామీ పథకం కార్మికులకు 600 రూపాయలు వేతనం చెల్లించి ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు బి కీర్తి అన్నారు. శనివారం చిన్న ఓగిరాల గ్రామంలో ఉపాధి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులు పలు సమస్యలు దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా గత ఏడాది చేసిన పనులకి వేతనాలు పెండింగ్ ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ పనిముట్లు ప్రభుత్వం సరఫరా చేయటం నిలిపివేశారని కార్మికులు తెలిపారు. పని ప్రదేశాల్లో టెంట్లు త్రాగునీరు మజ్జిగ వంటి వసతులు కల్పించడంలో పాలకులు వెనకబడి ఉన్నారని అన్నారు. ఈరోజు పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు ఇచ్చే ఆదుకోవాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు ఇచ్చి ఎఫ్ఎల్ని ఆదుకోవాలని కోరారు. ప్రతి కుటుంబానికి పని దినాలు కల్పించాలని అన్నారు.

తోట్లవల్లూరు: ఉపాధి కూలీలు ఎండల్లో పనిచేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సేలం ప్రకాష్ రావు ప్రభుత్వాధికారులను పత్రిక ముఖంగా కోరుతున్నామన్నారు. శనివారం నాడు మండలంలోని చాగంటిపాడు శివారు పెళ్లి వానిలంక గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడారు. కూలీలు మండుటెండలో పనిచేస్తున్నారని కనీసం టెంట్ సౌకర్యం మంచినీటి సౌకర్యం కూడా లేక అల్లాడిపోతున్నారని. పని ప్రదేశంలో వారికి కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు మండలంలోని అన్ని గ్రామాల్లో పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు కనీసం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-అవనిగడ్డ: కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డి పాలెం పంచాయతీ శివారు నక్కవానిదారి గ్రామానికి చెందిన జనసేన పార్టీకి చెందిన 20 కుటుంబాల వారు శనివారం వైసిపిలో చేరారు. అవనిగడ్డలోని పార్టీ కార్యాలయంలో ఆ గ్రామ పార్టీ నాయకులు జరుగు సురేష్, జరుగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు, కడవకొల్లు నరసింహారావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్, కోడూరు జడ్పిటిసి యాదవరెడ్డి సత్యనారాయణ, మండల కన్వీనర్ మాధవరావు పాల్గొన్నారు.

అరాచక పాలనకు ముగింపునిద్దాం : బొడ్డు

ప్రజాశక్తి-అవనిగడ్డ: రాష్ట్రంలో అరాచక పాలనను అంతమందించేందుకు ప్రతిఒక్కరూ కదలిరావాలని పెడన మాజీ మున్సిపల్ ఛైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు పిలుపునిచ్చారు. అవనిగడ్డ నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్‌ను శనివారం ఆయన కలిసి అభినందించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు అక్రమాలపై గత ఐదేళ్లుగా పోరాడుతూ తెలుగు భాషా సాంస్కృతిక వికాసానికి నిరంతరం కృషి చేస్తూ అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బుద్ధప్రసాద్‌ని కూటమి అభ్యర్థిగా ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్లు, తాగునీటికి శాశ్వత పరిష్కారం చూపాలి

టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ

ప్రజాశక్తి-గుడివాడ: రాష్ట్రంలోనే అతిపెద్దదైన గుడివాడలోని టిడ్కో కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని టిడ్కో కాలనీ అభివృద్ధి పోరాట కమిటీ కార్యదర్శి బి.అరుణ కోరారు. శనివారం ఆమె మాట్లాడుతూ టిడ్కో కాలనీలో ఇళ్లు కేటాయించిన లబ్దిదారులకు త్రాగునీరు, వీధిలైట్లు, డ్రైనేజీ వంటి సదుపాయాల కల్పనలో ప్రభుత్వం శ్రద్ధ చూపలేదని తెలిపారు. ఎన్నిసార్లు అడిగినా స్పందించకపోవడంతో కాలనీ వాసులు టిడ్కో కాలనీ అభివృద్ధి పోరాట కమిటీని ఏర్పాటు చేశామని వివరించారు. కమిటీ ఆధ్వర్యంలో నిరసనలు వ్యక్తం చేశామని చెప్పారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కొడాలి నానికి వినతిపత్రం ఇచ్చిన సమయంలో తాత్కాలికంగా వీధిలైట్లు ఏర్పాటు చేయిస్తానని చెప్పారని, ప్రస్తుతం ఏర్పాటు చేయిస్తున్నారని తెలిపారు. కమిటీ పోరాటం వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. అయితే అది తాత్కాలికమని, శాశ్వత ప్రాతిపదికన సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రస్తుతం కాలనీలో నీటి సదుపాయం లేదని, దీనిపై పోరాటం చేయగా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారన్నారు. ఇప్పటికీ కాలనీల్లో చాలామంది రెండు రోజులకు ఒకసారి స్నానం చేయాల్సిన దుస్థితి ఉందని పేర్కొన్నారు. చాలా ఇళ్లలో ప్రభుత్వం బిగించిన ట్యాపులు నాణ్యత లేకపోవడంతో ఊడిపోయాయని, దీంతో ట్యాంకుల్లోకి నీరు పంపగానే నీరు అంతా ఊడిపోయిన ట్యాపుల్లో నుండి బయటకు పోతున్నాయని చెప్పారు. వాటిని నిలువరించేందుకు ప్రభుత్వంగానీ, అధికారులుగానీ చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కాలనీలో చాలాచోట్ల తలుపులు కూడా నాసిరకంగా ఉన్నాయని, వాటినీ బాగుచేయించాలని కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య తీవ్రమవుతోందని చెప్పారు. మురుగునీటి పారుదల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండి ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోతోందని దాంతో దోమలు పెరిగి ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. పోరాటం ఫలితంగా తాత్కాలికంగా వీధిలైట్లు ఏర్పాటు చేయడం మంచిదే అయినా ప్రధాన సమస్య అయిన రుణమాఫీ చేయాలనే డిమాండ్‌పై వైసీపీ, టిడిపిలు తమ మేనిఫెస్టోలో పేర్కొనాలని లబ్ధిదారులు కోరుతున్నారు. శాశ్వతంగా సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

గోపాలమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖలో 24 సంవత్సరాలుగా గోపాలమిత్రాలుగా పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్కు నియోజకవర్గంలోని గోపాలమిత్రలు వినతిపత్రం అందజేశారు. శనివారం బుద్ధప్రసాద్ స్వగృహానికి వెళ్లి తమ సమస్యలను తెలిపారు. 24 గంటలు రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు చేస్తున్నామని వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థలో ఎహెచ్ఎలను ఏర్పాటు చేసి తమను ఆర్థికంగా కుంటుపరచారని వాపోయారు. గోపాలమిత్ర వ్యవస్థను పూర్తిగా రద్దు చేసే ఆలోచనలో వైసిపి ప్రభుత్వం ప్రయత్నాలు



చేస్తుందని అందువల్ల ఓటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తమకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బివి నాంచారయ్య, గంజాల వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఏసుబాబు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి కాంగ్రెస్‌కు ఓటేయండి : మతిన్



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మచిలీపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ మతీన్ విన్నవించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మచిలీపట్నం లోని 15,16 డివిజన్ లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రజలు జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ఓట్లు వేస్తే కేంద్రంలోని మోడీకి వేసినట్లేనని దానివల్ల రామన్న రోజుల్లో కూడా మన రాష్ట్ర అభివద్ధి చెందకుండా పాతాళానికి వెళ్ళిపోతుందని ఆయన అన్నారు. ఈ దేశానికి కాంగ్రెస్ వల్లే స్వతంత్రం లభించిందని, మన రాష్ట్రం బాగుపడాలంటే ప్రజలందరూ కాంగ్రెస్ కి ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. 9 కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలతో వాటిని చట్టబద్ధం చేసి ప్రజలకు ఈ పథకాలని అందేలా కచ్చితంగా చేస్తామని ఆయన వెల్లడించారు. బచ్చుపేట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం దగ్గరలో భక్తులను హస్తం గుర్తుకు రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో కోక ఫణి భూషణ్ ,చిలుకోటి ప్రసాద్, రజియా సుల్తానా, నూరుద్దీన్, డాక్టర్ గౌస్ మొహిద్దిన్, మహమ్మద్ ఆరిఫ్ హైదర్ తదితరులు పాల్గొన్నారు

ఓట్ల లెక్కింపు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: సాధారణ ఎన్నికల సందర్భంగా కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు హాళ్ల అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా చేస్తున్న ఏర్పాట్లు కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, బందర్ ఆర్డీవో ఎం వాణి, సర్వే ఏడి మనీషా త్రిపాఠి, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దివిసీమ రైతుల కష్టాలు తీర్చాం : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ: మండల పరిధిలోని వివేకనూరు గ్రామంలో శుక్రవారం రాత్రి వైసిపి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశంలో ఎమ్మెల్యే అవనిగడ్డ వైసిపి నియోజకవర్గ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు, మచిలీపట్నం పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు, యువ నాయకులు సింహాద్రి వికాస్, సింహాద్రి రామ్ చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దివిసీమ రైతులకు ఎలాంటి నీటి కష్టాలు లేవని గతంలో మాదిరిగా వాటర్ ట్యాంకర్ అవసరం ప్రజలకు రాలేదని చావు సాగునీరుకు ప్రజలు రైతులు ఎలాంటి ఇబ్బంది పడలేదని రైతులు సంతోషంగా పంటలు పండించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, తుంగల వేణుగోపాలస్వామి, ఎంపిటిసి వర్రే నరేష్‌బాబు, గుడివాక శివరావు, చింతలపూడి బాలు పాల్గొన్నారు.

తాగునీటి కష్టాలకు వైసిపిదే బాధ్యత : వెనిగండ్ల

ప్రజాశక్తి-గుడివాడ: పట్టణ ప్రజలు నేడు తాగునీటి కోసం కష్టాలు పడుతున్నారని, దీనికి కారణం అధికార పార్టీకి చెందిన నాయకులే కారణమని టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక 25వ వార్డులోని పంపుల చెరువును మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులతో కలసి వెనిగండ్ల రాము పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల క్రితం గండిపడినా నేటి వరకు మరమ్మతులు చేయకపోవడంతో 36 ఎకరాల చెరువు పూర్తిగా ఎండిపోవడం బాధాకరమని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పాత చెరువు గండి పూడ్చి ఆ చెరువును కూడా అందుబాటులోకి తెస్తామన్నారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరులో గుడివాడ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. తొలుత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ



టిడిపి అధికారం చేపడితే ప్రజలకు అందే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ సాయన పుష్పవతి, రామరాజు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-పెదపారుపూడి: టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా శనివారం పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ గ్రామంలో మరియు లక్ష్మీపురం మసీదులో జరుగుతున్న ఇఫ్తార్ విందుకు హాజరై మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షు డు చలసాని రమేష్ చౌదరి, మండల కార్యదర్శి మసిముకు రాంబాబు, కలపాల కిషోర్ ,దానం పోయిన వెంకటనారాయణ, రామారావు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): స్థానిక 3వ డివిజన్‌కు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు శనివారం మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో టిడిపి లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గోపీచంద్, పిప్పల్ల వెంకన్న, మాదివాడ రాము, కొరియర్ శ్రీను, మోతుకూరి అంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్‌సిఇ అధ్యాపకునికి పిహెచ్‌డి



ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకునిగా పనిచేస్తున్న ఏ నాగేశ్వర రావుకు పిహెచ్‌డిని ప్రదానం చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు శనివారం తెలిపారు. తిరుచిరాపల్లి ప్రొడక్షన్ ఇంజినీరింగ్ విభాగంలో రోడ్ సేఫ్టీ ఎనలైజింగ్ డ్రైవర్ డిస్ట్రక్షన్, డ్రైవింగ్ ఎర్రర్స్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ డిస్ట్రక్షన్ సిస్టమ్ అనే అంశంపై చేసిన పరిశోధనకు పిహెచ్‌డిని ప్రదానం చేశారన్నారు. ఈ పరిశోధన డాక్టర్ ఆర్ జైపాల్ ప్రొఫెసర్ తిరుచిరాపల్లి పర్యవేక్షణలో జరిగిందని ఈ పరిశోధన ప్రజారోగ్య సమస్యగా రహదారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం, రోడ్డు మరణాలు, ప్రమాద కారకాల లక్షణాలను అంచనా వేయటంలో ఉపయోగపడుతుందని తెలిపారు. నాగేశ్వరరావును ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

నేడు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : విజయవాడ అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘాల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు సిఎ గడ్డం సత్యనారాయణ తెలిపారు. కస్తూరిబాయిపేటలోని విజయవాడ అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ, పూర్వపు అధ్యక్షులు దర్శి వాసు మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో తమ సంఘం ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. కార్యక్రమాలన్ని మరింత విస్తృతం చేసే దిశగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు అమ్మ కళ్యాణమండపంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపి టిజి వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. విలేకరుల సమావేశంలో సంఘం ప్రతినిధులు పెనుగొండ సుబ్బరాయుడు, సింహాద్రి గోపి, కోన సంతోష్ పాల్గొన్నారు.



నగరంలో 'డిజె టిల్లుస్క్వేర్' బృందం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : డీజే టిల్లు చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన టిల్లు స్క్వేర్ చిత్రం 100 కోట్ల వసూళ్లకు చేరువ అవ్వడం చాలా ఆనందంగా ఉందని హీరో సిద్ధార్థ జొన్నలగడ్డ అన్నారు. ఈ మేరకు శనివారం నగరంలోని టిల్లు స్క్వేర్ చిత్రం ప్రదర్శింపబడుతున్న థియేటర్లలో ఆ చిత్ర యూనిట్ సందడి చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హీరో సిద్ధార్థ జొన్నలగడ్డ మాట్లాడుతూ డీజే టిల్లు విజయంతో టిల్లు స్క్వేర్ నిర్మించామన్నారు. కథా బలం ఉంటే భాష యాసతో సంబంధం లేకుండా ప్రేక్షకులు చిత్రాలను విజయవంతం చేస్తారన్నారు. టిల్లు స్క్వేర్ పూర్తిగా కమర్షియల్ యూత్ ఎంటర్టైన్మెంట్ చిత్రం అన్నారు. తమ చిత్రాన్ని ఆదరించి విజయవంతం చేసినందుకు ప్రేక్షకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. డిజె టిల్లు స్క్వేర్‌కు కొనసాగింపుగా కథను రెడీ చేస్తున్నామని త్వరలో దానిని పూర్తిచేసే ఆలోచనలో ఉన్నామని తెలియజేశారు. అనంతరం చిత్ర దర్శకుడు మల్లిక రామ్ మాట్లాడుతూ ఈ చిత్రం విజయవంతమైనందుకు ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి చోట కలెక్షన్లు బాగా వస్తున్నాయని తమను ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంగీత దర్శకుడు రామ్ మిరియాల, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఎంటర్టైన్మెంట్స్ జనరల్ మేనేజర్ ఆశిష్ నీలగిరి పాల్గొన్నారు.

భానుడు భగభగ...

అప్పుడే భానుడు భగభగమంటున్నాడు. జనంపై నిప్పులు కురిపిస్తున్నాడు. దీంతో ఎండలు మండుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఏప్రిల్ ప్రారంభంలోనే ఎండతీవ్రతలు పెరిగిపోవడంతో ప్రజలు అల్లాడుతున్నారు. ఉష్ణోగ్రతలు తీవ్ర స్థాయిలో ఉంటున్నాయి. ఉదయం 9 గంటల నుండే ఎండ తీవ్రత పెరుగుతూ మధ్యాహ్న సమయానికి నిప్పుల కొలిమిలా మారిపోతోంది. దీంతో ప్రజలు రోడ్లపైకి రావాలంటేనే భయపడిపోతున్నారు. 10 గంటల నుండే రోడ్లపై కర్ఫ్యూ వాతావరణం కనిపిస్తోంది. దీంతో ప్రజలు తమ ప్రయాణాలను కూడా వాయిదా వేసుకుంటున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మేలో ఇంకెంతగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయోనని ఆందోళన చెందుతున్నారు. గత వారం రోజుల ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే 36 డిగ్రీల నుండి 42 డిగ్రీల వరకు నమోదయ్యాయి. శనివారం అత్యధికంగా 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదు కావడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. భానుడి ప్రతాపానికితోడు తీవ్ర వడగాల్పులు వీస్తున్నాయి. ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. భానుడు కక్కుతున్న సెగలతో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్‌ను ప్రకటించింది. వచ్చే నాలుగైదు రోజుల వరకు 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లుగా వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. ఈ నేపథ్యంలో అవకాశం ఉన్నవారు ఏసిలు, కూలర్ల వద్దకు చేరిపోతున్నారు. కొందరు నీడ పట్టున ఉంటున్నారు. వ్యాపారాల్లేక చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థికంగా నష్టపోతున్నారు. మరోపక్క ఎండల తీవ్రత వల్ల శీతల పానీయాలకు గిరాకీ ఏర్పడింది. కూల్ డ్రింక్స్ షాపులకు రద్దీ పెరిగింది. ఫ్రూట్ జ్యూస్ షాపులకు కూడా తాకిడి ఎక్కువగా ఉంటోంది. కొబ్బరి బొండాలకు డిమాండ్ పెరుగుతోంది. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది. అలాగే డీ హైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉంది. అందువల్ల ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అత్యవసరమైన పనులుంటేనే మధ్యాహ్నం బయటకు వెళ్లాలి. సాధ్యమైనంత వరకు ఉదయం 10 గంటలలోపు, సాయంత్రం 4 గంటల తర్వాత ముఖ్యమైన పనులు చూసుకోవాలి. బయటకు వెళ్లే సమయంలో తెల్లటి దుస్తులు ధరించడంతోపాటు ముఖానికి గుడ్డ కట్టుకోవాలి. మార్గంమధ్యలో కొబ్బరినీళ తాగాలి. మంచినీరు అధికంగా తీసుకోవాలి. పండ్ల రసాలు, జ్యూస్లు అధికంగా తీసుకుంటే శరీరంలో శక్తి పెరుగుతుంది. వడదెబ్బ నుంచి బయటపడేందుకు వీలుంటుంది. ఎండల్లో తిరిగితే ఒఆర్ఎస్ పాకెట్‌ను లీటరు నీటిలో కలిపి తాగితే మంచిది. ఏదైనా అనారోగ్య సమస్యలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. అధికార యంత్రాంగం కూడా చర్యలకు ఉపక్రమించాలి. వడగాల్పుల వల్ల వడదెబ్బకు గురికాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి. పని ప్రదేశాల్లో కూలీలకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఉపాధి కార్మికులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పనిచేసే వారి కోసం తాగునీరు, నీడ ఏర్పాటు చేయాలి.

- డెస్క్

గుండె శస్త్రచికిత్సలో విప్లవాత్మక ఆవిష్కరణలు: డాక్టర్ వరుణ్



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : గుండె శస్త్రచికిత్సల్లో అనేక విప్లవాత్మక ఆవిష్కరణలు అందుబాటులోకి వచ్చాయని, నూతన విధానాలను అందిపుచ్చుకుని రోగులకు మెరుగైన సేవలందించే దిశగా వైద్యులకు ప్రోత్సాహమందించేందుకు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఇంటర్వెన్షనల్ కార్డియాక్ సర్జన్స్ (ఐఏఐసీఎస్) కృషి చేస్తోందని.. ఐఏఐసీఎస్, ఐఎన్ఎఐసిఎస్ జనరల్ సెక్రటరీ డాక్టర్ గుంటూరు వరుణ్ తెలిపారు. ఐఏఐసీఎస్ తొలి వార్షికోత్సవం నగరంలోని తాజ్ వివంతా హోటల్లో శనివారం నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన 3వ హ్యాండ్స్-ఆన్ క్యాథ్ స్కిల్స్ వర్క్ షాప్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యశాలలో వివిధ అంశాలపై పలువురు నిపుణులు ప్రసంగించారు. వివిధ శస్త్రచికిత్సలకు సంబంధించి వైద్యులకు సమగ్ర శిక్షణ అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గుంటూరు వరుణ్ ప్రసంగిస్తూ.. ప్రపంచస్థాయి గుండె శస్త్రచికిత్సలను ప్రజలందరికీ చేరువ చేయడమే తమ సంస్థ లక్ష్యమని అన్నారు. ఐఏఐసీఎస్ సేవలను ప్రపంచ స్థాయిలో విస్తృతం చేసే లక్ష్యంతో ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఇంటర్వెన్షనల్ కార్డియాక్ సర్జన్స్ (ఐఎన్ఎఐసిఎస్)ను ప్రారంభించామని డాక్టర్ వరుణ్ ప్రకటించారు. నూతనంగా ఆవిర్భవించిన ఐఎన్ఎఐసిఎస్ ప్రెసిడెంట్‌గా ముంబయికి చెందిన డాక్టర్ జైనలబెడిన్ హమ్దులే, వైస్ ప్రెసిడెంట్‌గా కోయంబత్తూరుకు చెందిన డాక్టర్ ప్రశాంత్ వైజయనాథ్, జనరల్ సెక్రటరీగా విజయవాడ డాక్టర్ వరుణ్ కార్డియాక్ సైన్సెస్ అధినేత డాక్టర్ గుంటూరు వరుణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ ప్రశాంత్ వైజయనాథ్ ఐఏఐసీఎస్ అధ్యక్షోపన్యాసం చేయగా, డాక్టర్ సీ.ఎస్. హిరామత్ ఐఏసీటీఏస్ అధ్యక్షోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేక్ జవాలి, డాక్టర్ గోపాలకష్ణ గోఖలే, డాక్టర్ జయకష్ణన్, డాక్టర్ ఉగల్ కిషోర్ మిశ్రా, డాక్టర్ వినీత్ మహాజన్, డాక్టర్ రెహాన్, కేఎంయు చైర్మన్ డాక్టర్ చలసాని ఆంజనేయులు తదితరులు ప్రసంగించారు. దేశ విదేశాల నుంచి ప్రముఖ గుండె శస్త్రచికిత్స నిపుణులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీను

ఎన్నికల నియమావళి పాటించాలి

ప్రజాశక్తి - గంపలగూడెం: జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికలను పరిష్కరించుకొని కోడ్ అమల్లో ఉందని గంపలగూడెం ఎస్ఐ ఎస్.శ్రీను తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం కొత్తపల్లిలో అఖిలపక్షాలు ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ గ్రామంలో ఏ పార్టీ విషయమైనా చట్ట విరుద్ధంగా ప్రస్తావన చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పమన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులతో, ప్రజలతో ఎన్నికల నియమావళి పాటించాల్సిన పరిస్థితులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

విద్యుత్ భారాలపై పోరాడేందుకు సిపిఎంను గెలిపించాలి

27వ డివిజన్ పాదయాత్రలో చిగురుపాటి బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ భారాలపై నికరంగా పోరాటానికి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సిపిఎంను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిగురుపాటి బాబూరావు అన్నారు. విజయవాడ 27డివిజన్ గులాబీతోట తదితర ప్రాంతాల్లో మార్పు కోసం సిపిఎం పాదయాత్ర, ఇంటింటి ప్రచారం శనివారం కొనసాగింది. విద్యుత్ ఇతర భారాలపై ప్రజలు గగ్గోలు పెట్టారు. చెత్తపన్నుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల నాశనం చేస్తున్న బిజెపి, మోడీ తీరుపై ప్రజలు ఆవేదన వెలిబుచ్చారు. లౌకికవాదం కోసం నిలబడుతున్న సిపిఎంను బలపరుస్తామని స్థానికులు నేతలకు మాట ఇచ్చారు. కార్యక్రమానుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ... గత ఐదేళ్లలో 20వేల కోట్ల రూపాయల పైగా విద్యుత్ భారాలను రాష్ట్ర ప్రజలపై బిజెపి, వైసిపి ప్రభుత్వాలు మోపాయని అన్నారు. బిజెపి, వైసిపి, టిడిపిలు విద్యుత్ భారాలు మోపే విషయంలో తేడా లేదన్నారు. అందరిదీ ఒకటే విధానం అన్నారు. ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని నాశనం చేసి, ఆదానీ కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రమాదకర విధానాలను మోడీ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కేంద్రానికి లొంగి తన ప్రయోజనాల కోసం విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేస్తుందన్నారు. గత ఐదేళ్లలో రూ.20 వేల కోట్లకు పైగా విద్యుత్ భారాలను దొడ్డి దారిన మోపిందని ధ్వజమెత్తారు. ఇప్పటికీ మూడు రకాల సర్దుబాటు ఛార్జీలను వసూలు చేస్తుందని, ఎన్నికల అనంతరం మరో రూ.10 వేల కోట్లు సర్దుబాటు ఛార్జీలు సిద్ధంగా ఉన్నాయన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు టైం బాంబుల్లా పొంచి ఉన్నాయని, ముందస్తుగా బిల్లు చెల్లించే ప్రీపెయిడ్ విధానం రానుందని అన్నారు. పగలు, రాత్రి వాడిన విద్యుత్ ఛార్జీలు విడివిడిగా వసూలు చేసే విధానానికి సిద్ధమైందన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఖర్చు మొత్తాన్ని వాయిదాల పద్ధతిలో జనంపై వేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపన్నాయన్నారు. తొలి నుండి సిపిఎం, కమ్యూనిస్టులు, ప్రజా సంఘాలు విద్యుత్ సంస్కరణలపైన, భారాలపైన నికరంగా నిరంతరాయంగా పోరాడుతున్నాయని అన్నారు. కేంద్రంలో విద్యుత్ చట్ట సవరణలకు వ్యతిరేకంగా దీర్ఘకాల ఉద్యమం సాగిస్తున్నాయని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో మిలిటెంటు ఉద్యమాన్ని నడిపి, ప్రాణ త్యాగాలు చేశాయి. నేడు వైసిపి పాలనలో విద్యుత్ నియంత్రణ మండలి ముందు ఆధారాలతో సహా నిరంతరం పోరాడుతుందన్నారు. సిపిఎం స్మార్ట్ మీటర్లు, విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు ఇతర భారాలు, ప్రభుత్వ విద్యుత్ సంస్థల పరిరక్షణ తదితర అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా పోరాటం సాగాలని అన్నారు. అందుకు సిపిఎం, కమ్యూనిస్టులు శాసనసభలో ఉండాలి. ప్రజాక్షేత్రంలో మరింత బలం పెంచాలి. స్మార్ట్ మీటర్లు ఎదుర్కోవటానికి సిపిఎంను అసెంబ్లీకి పంపంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్. శ్రీనివాస్ నాయకులు టీ.ప్రవీణ్, మల్లంపల్లి శివ, బాలాజీ, సాంబశివరావు, ఆశ, షకీలా, శివలింగం, సుప్రజ, ఏ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న బాబూరావు